# Cancer awareness program at AIIMS Bibinagar.

ఈనాడు
epaper.eenadu.net

## క్యాన్సర్‌పై అవగాహన

బీబీనగర్, న్యూస్‌టుడే: ప్రారంభ దశలో గుర్తించి, చికిత్స అందించడం వల్ల క్యాన్సర్‌ను జయించవచ్చని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత అగర్వాల్ అన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని బీబీనగర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, రేడియేషన్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో బీబీనగర్ ఎయిమ్స్‌లో శుక్రవారం నిరంతర నర్సింగ్ విద్య (సీఎన్ఈ) కార్యక్రమం నిర్వహించారు. రేడియేషన్ ఆంకాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, హెచ్‌వోడీ డాక్టర్ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్వహణలో బహుళ విభాగ సహకార ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ నితిన్ జాన్, డీన్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లత, ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, ఎంఎన్‌జే ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, సనత్‌నగర్ ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ నర్సింగ్ నిపుణులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత అగర్వాల్

Date : 08/11/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 03